# నీరు లేక ఎండిపోయిన వరద కాలువలు..

## సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు

మెట్‌పల్లి, జూలై 15, ప్రజాజ్యోతి: మెట్‌పల్లి పట్టణం పరిసర ప్రాంతాల్లో ఉన్న వరద కాలువలు నీటి ప్రవాహం లేక పూర్తిగా ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ కాలువల్లో నీరు అందకపోవడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని పలు గ్రామాల రైతులు సాగునీటి కోసం వరద కాలువలపైనే ఆధారపడుతుంటారు. అయితే ప్రస్తుతం కాలువల్లో చుక్క నీరు కూడా లేకపోవడంతో వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు నీటి కొరత ఏర్పడి దిగుబడిపై తీవ్ర



ప్రజాజ్యోతి
కరీంనగర్
రాజన్న సిరిసిల్ల, జగిత్యాల, పెద్దపల్లి
గురువారం 16, జులై 2026 www.prajajyothinews.com పేజీలు :10

# జోన్-3లో కరీంనగర్ పోలీసుల జయకేతనం

– రాష్ట్ర పోలీస్ క్రీడల్లో 11 పతకాలతో అగ్రస్థానం



కరీంనగర్ క్రైం, జూలై 15, (ప్రజాజ్యోతి): 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలు,స్పోర్ట్స్ మీట్‌లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సత్తా చాటింది.వివిధ క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కమిషనరేట్‌కు చెందిన అధికారులు,సిబ్బంది మొత్తం 11 పతకాలు సాధించి జోన్-3లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు.ఈ పోటీల్లో కరీంనగర్ కమిషనరేట్ క్రీడాకారులు 2 స్వర్ణ, 4 రజత, 5 కాంస్య పతకాలు గెలుచుకుని కమిషనరేట్‌కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు.జోన్-3లో సిద్ధిపేట కమిషనరేట్ 5 పతకాలతో



# ప్రభుత్వ ఆసుపత్రి ముందు చెత్తకుప్పలు..!

- రోగుల ప్రాణాలతో చెలగాటమా..?
- పట్టించుకోని మున్సిపల్ శాఖ ప్రజల్లో ఆగ్రహం
- దుర్వాసన, దోమలతో నరకయాతన
- పరిశుభ్రతపై అధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమా..?

**కోరుట్ల, జూలై 15 ప్రజాజ్యోతి**ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి ముందు చెత్తాచెదారం పేరుకుపోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోరుట్ల పట్టణంలోని 32వ వార్డులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద రోజుల తరబడి చెత్తను తొలగించకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీనిపై స్థానికులు, రోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి ప్రతి రోజు వందలాది మంది రోగులు చికిత్స కోసం వస్తుంటారు



# ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

–రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

– ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్

వేములవాడ,జులై,15:ప్రజాజ్యోతి. ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు

# గంగాధర మండల వాసికి జాతీయ కళారత్న అవార్డు

మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా బహుమతి ప్రధానం.

హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబికులు.



# తిమ్మాపూర్ ప్రభుత్వ దావఖానలో సిబ్బంది నియమించాలి

### – సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మాతంగి శంకర్



**తిమ్మాపూర్, జులై 15 ( ప్రజాజ్యోతి ) :-** కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో రెగ్యులర్ డాక్టర్లను ఇతర స్టాఫ్ ను తక్షణమే నియమించాలని సిపిఎం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ మాతంగి శంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఎం పార్టీ బృందం తిమ్మాపూర్ మండల కేంద్రంలోని హాస్పిటల్ ను సందర్శించి అక్కడ నెలకొన్న సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కామ్రేడ్ మాతంగి శంకర్ మాట్లాడుతూ వర్షాకాలంలో సిజనల్ వ్యాధులు, జ్వరాలు వస్తున్నాయని ఆసుపత్రిలో కనీస సౌకర్యాలు లేవని, రెగ్యులర్ డాక్టర్లు లేరని, ఇతర సిబ్బంది లేరని తక్షణమే రెగ్యులర్ డాక్టర్లను, స్టాఫ్ నర్స్ లను, ల్యాబ్ టెక్నీషియన్ నియమించి మౌలిక సదుపాయాలు కల్పించాలని అధికారులను కోరారు. ప్రభుత్వం క్రమంగా హాస్పిటల్ లను నిర్వీర్యం చేస్తుందని, రోగులకు కనీసం వాష్ రూమ్ లేవని ఉన్నవాటిని కుడా సరిగా మెయింటెయిన్ చేయడం లేదని అన్నారు. హాస్పిటల్స్ చుట్టూ విపరీతమైన గడ్డి, చెట్లు పెరిగిపోయాయని దీంతో ఈగలు దోమలతో పాటు, పాములు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు. స్థానిక ప్రజాప్రతినిధులు కాని అధికారులు ఆసుపత్రిని పట్టించుకోవడం లేదని ఆరోపించారు. మండల కేంద్రంలో ఆసుపత్రిలో కనీసం 18 మంది స్టాఫ్ ఉండాల్సి ఉండగా కేవలం 6 గురు మాత్రమే ఉన్నారని ఆవేదన వ్యక్తంచేశారు. సరిపడా సిబ్బంది లేకపోవడంతో చిన్నపిల్లల వ్యాక్సిన్, గర్భిణీ స్త్రీలకు వ్యాక్సిన్స్ తప్ప పెద్దగా వైద్యం చేసే పరిస్థితి కుడా లేదని ఆరోపించారు తక్షణమే జిల్లా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి తిమ్మాపూర్ మండల హాస్పిటల్లో రెగ్యులర్ సిబ్బంది నియమించి మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు కాల్వ సురేష్, మాతంగి మహేష్, గడ్డి అయిలయ్య, మాతంగి రాజయ్య, సంపత్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యం

### –రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
### – ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర ప్రభుత్వ విప్



**వేములవాడ, జులై, 15: ప్రజాజ్యోతి.** ఆపదలో ఉన్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు అండగా నిలవడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు.. రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బుధవారం ముఖ్యమంత్రి సహాయనిధి (సీ. ఎం. ఆర్. ఎఫ్ ) చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వేములవాడ పట్టణ పరిధికి చెందిన 37 మంది లబ్ధిదారులకు రూ. 13 లక్షల 57 వేల, వేములవాడ అర్బన్ మండల పరిధికి చెందిన 18 మంది లబ్ధిదారులకు రూ. 5 లక్షల 66 వేల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా విప్ మాట్లాడుతూ, ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్సలు పొందలేని నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ఎంతో ఉపయోగంగా మారిందన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కొన్నా ప్రభుత్వం అండగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందేలా కృషి చేస్తున్నామని తెలిపారు. అనారోగ్యంతో బాధపడుతున్న కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వేగంగా ఆర్థిక సహాయం అందించడం వల్ల వారికి ఆర్థిక భారం తగ్గుతోందని పేర్కొన్నారు.

## వర్షాలుపడాలనిగ్రామదేవతలకుపూజ లుచేసి, పాలతోఅభిషేకలు చేసిన ప్రజలు



**వేములవాడ, జులై, 15: ప్రజాజ్యోతి.** వేములవాడ రూరల్ మండలం ఫాజిల్ నగర్గ్రామంలోవర్షాలుపడాలనిగ్రామ దేవాతలకుపాలా భిషేకం, చేసినగ్రామరైతులుసర్పంచ్ఉపసర్పంచ్, మాజీవైస్ఎం.పీ. పీగ్రామప్రజలుయువకులుఅన్నికుల సంఘనాయకులుఅలాగే, పూర్వంనుండిఅనవయితీగావస్తున్నకనికలఅమ్మవారికీ, బెల్లంపానకం, సమర్పించిఅనంతరంగుడివద్దఅన్నదానకార్యక్రమమంనిర్వహించ దం జరిగింది.

## భూభారతి బుసర్వే పై రైతులకు అవగాహన సదస్సు



**గంభీరావుపేట జూలై 15 (ప్రజాజ్యోతి):** భూ భారతి చట్టం అమలులో భాగంగా శ్రీనివాసపురం రెవిన్యూ శివారు భూముల రీ సర్వే ప్రక్రియ లో భాగంగా గంభీరావుపేట గ్రామంలో బుధవారం గ్రామ సభ నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్డీవో శ్రీధర్ బాబు మరియు అసిస్టెంట్ డైరెక్టర్ శ్రీనివాస్ , సర్వే ఌ ల్యాండ్ రికార్డ్స్ వెంకట చారి, హాజరు అయినారు, ఇట్టి గ్రామ సభలో భూముల రీ సర్వే మరియు దాని ఆవశ్యకత గురించి రైతులకు అవగాహన కల్పించారు, ఇట్టి కార్యక్రమంలో గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీసర్పంచ్ మల్లు గారి పద్మ నరస గౌడ్, మరియు పాలక వర్గం సభ్యులు, తహశీల్దార్ మారుతీ రెడ్డి, గారు, మండల సర్వేయర్ చంద్రమోహన్, మరియు రైతులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికురాలుకు సహాయం.



**ఎల్లారెడ్డిపేట జిల్లా15 (ప్రజా జ్యోతి)** ఎల్లారెడ్డిపేట మండలం రాచర్ల గొల్లపల్లి గ్రామానికి చెందిన పారిశుధ్య కార్మికురాలు తను సొంత ఇంటిలో పనిచేస్తూ జారి పడగా చేతికి గాయం అవడంతో గ్రామ సర్పంచ్ కొండ రమేష్ గౌడ్ పరామర్శించి 2000 రూపాయల తక్షణ సహాయాన్ని అందించారు. గ్రామ కార్యదర్శి రామకృష్ణ బిల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ంచాయతీ పాలకవర్గ సభ్యులు పరామర్శించారు.

## చొప్పదండి పట్టణ బిజెపి కార్యవర్గ సమావేశం



**చొప్పదండి ,జూలై 15 (ప్రజా జ్యోతి):** చొప్పదండి భారతీయ జనతా పార్టీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో బుధవారం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. బిజెపి జిల్లా కార్యదర్శి ,ముఖ్య అతిథి ఉప్పు రామకిషన్ మాట్లాడుతూ పార్టీ సంస్థాగత బలోపేతం, బూత్ స్థాయి కమిటీల పనితీరు, సభ్యత్వ నమోదు, ప్రజా సమస్యలపై చేపట్టాల్సిన కార్యాచరణపై సూచనలు చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి పథకాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకువెళ్లాలని చెప్పారు. రాబోయే రోజుల్లో పార్టీ చేపట్టనున్న కార్యక్రమాలను విజయవంతం చేయడానికి ప్రతి కార్యకర్త సమన్వయంతో పనిచేయాలని, ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలని అన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్ల డంతో పాటు చొప్పదండి పట్టణంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందుకు కార్యాచరణరూపొందించారు. ఈ సమావేశానికి పట్టణ అధ్యక్షుడు చిల్ల శ్రవణ్ కుమార్ అధ్యక్షత వహించగా, 8 వ వార్డు కౌన్సెలర్ రాజన్నల రాజు, 13 వ వార్డు కౌన్సిలర్ జిట్టమంగ కుమార్ ,జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, జిల్లా ఎండోమెంట్ కో కన్వీనర్ వడ్లూరి సుధాకర్, పట్టణ మాజీ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ ,పట్టణ ప్రధాన కార్యదర్శి జిట్టా కుమార్, చల్లా అనూష్, జిల్లా బీజేపీ నాయకులు సంగ నరేష్, మంచిగట్ల మల్లేష్, గుర్రం సమరసింహారెడ్డి , పట్టణ ఉపాధ్యక్షులు సిరిపురం గంగారాం, ఓబీసీ మోర్చా అధ్యక్షులు అమరుగొండ తిరుపతి, మహిళా మోర్చా అధ్యక్షు రా లు పెంచికల రమాదేవి, కిసాన్ మోర్చా అధ్యక్షులు కళ్లెం మనీష్ రెడ్డి, బీజేవైఎం పట్టణ అధ్యక్షులు గంగు సంపత్, పట్టణ కార్యదర్శి అర్ధవెల్లి శ్రీనివాస్ ,పొన్నం రజిత, పెంచికల అజయ్ ,ఆదిత్య తదితరులు పార్టీ సీనియర్ నాయకులు, కార్యవర్గ సభ్యులు, బూత్ అధ్యక్షులు, మోర్చా అధ్య క్షులు, శక్తికేంద్ర ఇన్చార్జీలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గంగాధర మండల వాసికి జాతీయ కళారత్న అవార్డు

### మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా బహుమతి ప్రధానం.

### హర్షం వ్యక్తం చేస్తున్న కుటుంబీకులు.



**గంగాధర జూలై 15: (ప్రజా జ్యోతి):** గంగాధర మండలం రంగారావుపల్లి గ్రామానికి చెందిన ఇమ్మడోజు శ్రీనివాస్ చారి గత 28 సంవత్సరాలుగా బ్రహ్మంగారి నాట్య కళామండలి లో కళాకారుడిగా గురుబ్రహ్మగా ప్రధాన పాత్రను పోషిస్తున్నారు. జన సాహిత్య అకాడమీ రాష్ట్ర చైర్మన్ పాముల రమణ గ్రామీణ ప్రాంతంలో ఉన్న కళాకారులను గుర్తించి జాతీయ కళా రత్న అవార్డుకు ఎంపిక చేసి తెలంగాణ తొలి మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య చేతుల మీదుగా సుందరయ్య కళ భవన్లో జాతీయ కళా రత్న అవార్డును ప్రధానం చేశారు. ఈ అవార్డును ప్రధానం చేసిన జన సాహిత్య అకాడమీ రాష్ట్ర చైర్మన్ పాముల రమణకు కళా రత్న అవార్డు గ్రహీత శ్రీనివాస్ చారి కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న శ్రీనివాస్ కుటుంబీకులు, గ్రామస్తులు, పలువురు ఆయనను అభినందిస్తున్నారు.

# ఎగ్లస్పూర్ గ్రామస్థునికి 2 లక్షల యాబై వేల ఎల్ఓసి మంజూరు.


VEMULA SRINIVASULU, LLM., MBA.,
O.S.D. TO CHIEF MINISTER
GOVERNMENT OF TELANGANA

CHIEF MINISTER'S OFFICE

Lr. No.3328/CMRF-LOC/2026, Dated:15-07-2026

To
The Director,
M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82

Sir,

Sub:- CMRF-Sanction of LOC Under CMRF to M/s NIZAMS INSTITUTE OF MEDICAL SCIENCES, PUNJAGUTTA, HYDERABAD-82 towards treatment of individuals-Reg.

With best wishes.

Yours sincerely,

Copy to:
SRI SRINIVAS AADI,
Hon'ble MLA VEMULAWADA - GOVT WHIP
Copy to:
PASULA EBINAZER

**కోనరావుపేట, జూలై .15(ప్రజాజ్యోతి)** కొనరావుపేట మండలం ఎగ్లస్పూర్ గ్రామానికి చెందిన పసుల ఎభినేజర్ , తండ్రి రమేష్, అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొగ వైద్య ఖర్చుల నిమిత్తం కొరకు ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్,2 లక్షల యాబై వేల రూపాయల ఎల్ఓసి మంజూరు చేశారు. మంజూరు కి సహకరించిన ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ , మరియు కోనరావుపేట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మానుక సత్యం,లకు అతడి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలుగునాటగాంధీజీగొంతుకైన,స్వాతంత్రోద్యమధీశాలి దుర్గ్గాబాయి విక్కుర్తి.లక్ష్మీనారాయణప్రధానోపాధ్యాయుడు

**వేములవాడ,జులై,15:ప్రజాజ్యోతి** భారత స్వాతంత్ర్యసమరయోధురాలు, సంఘసంస్కర్త,న్యాయవాదిదుర్గాబాయిదేశ్ముఖ్117వజయంతిసందర్భంగా ప్రాథమిక పాఠశాల న్యూ అర్బన్కాలనీ, వేములవాడలోదుర్గాబాయిచిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపా ధ్యాయు డు విక్కుర్తి లక్ష్మీనారాయణ మాట్లాడుతూ “దుర్గాబాయి 1909జూలై15నఆంధ్రప్రదేశ్లోనిరాజమహేంద్రవరంలోజన్మించారని, చిన్నతనంలోనే ఇంగ్లీష్మాధ్యమాన్ని వ్యతిరేకిస్తూపాఠశాలను బహిష్కరించారని, గాంధీజీ స్ఫూర్తితో స్వాతంత్ర్య ఉద్యమంలోపాల్గొనిఉప్పుసత్యాగ్రహంలో చురుగ్గా వ్యవహరించి పలుమార్లు జైలుశిక్ష అనుభవించారని ,జైలుజీవితం లోనేఉన్నతచదువుల పూర్తి చేసి,మద్రాసు హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీసు చేశారని, మహిళల అభ్యున్నతి కోసం 1937 లో ‘ఆంధ్ర మహిళా సభ’ను స్థా పించారని, దీని ద్వారా ఎంతోమంది మహిళలకు ఉచిత న్యాయ సహాయం, విద్య వృత్తిశిక్షణఅందించారని, 1953 లో ఆమె కేంద్ర సాంఘికసంక్షేమబోర్డుకు మొదటిఅధ్యక్షురాలిగానియమితులయ్యారని, అక్షరా స్యతకు ఆమె చేసిన కృషికి గాను 1971లో యూనిస్కోఅవార్డు అందుకున్నారని,స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగపరిషత్సభ్యురాలుగా ఉంటూహిందూకోడ్ ,బిల్లురూపకల్పనలో చురుకైన పాత్ర పోషించారని, ప్రణాళికాసంఘం



సభ్యురాలిగా కూడా సేవలు అందించారని, దుర్గాబాయి 1953 లో అప్పటి కేంద్ర ఆర్థికమంత్రి,ఆర్.బి.ఐ మొదటిభారతీయగవర్నర్ అయినడాక్టర్ చింతామణి ద్వారకానాథ్ దేశ్ ముఖ్ ను వివాహం చేసుకున్నారని, ఆమెతన ఆత్మకథను’ ది స్టోన్ దట్స్పీకెత్’పేరుతో రచించారని,స్వాతంత్రోద్యమకార్యక్రమాల్లో భాగం గా తెలుగు రాష్ట్రానికి వచ్చిన గాంధీజీకి స్వాతంత్ర్య సంగ్రామ నిధిగా తన చేతి బంగారు గాజులను విరాళంగావిద్యార్థి దశలోనేఅందించిందని, మరోసారి టికెట్ లేకుండా కాంగ్రెస్ సభలకు హాజరైన నెహ్రూని సైతం అడ్డుకున్నధీశాలిదుర్గాబాయి”అనిపేర్కొన్నారు. కార్యక్రమంలోఉపాధ్యాయులుదుర్శేటి.లక్ష్మీనారాయణ ,దాసరి. సుజాత,అంగన్వాడి ఉపాధ్యాయురాలులిక్కిడి .మంజుల ,పులి.శారద,విద్యార్థులుపాల్గొన్నారు.

# జోన్-3లో కరీంనగర్ పోలీసుల జయకేతనం

### - రాష్ట్ర పోలీస్ క్రీడల్లో 11 పతకాలతో అగ్రస్థానం



**కరీంనగర్ క్రైం, జూలై 15, (ప్రజాజ్యోతి):** 5వ తెలంగాణ రాష్ట్ర పోలీస్ క్రీడలు,స్పోర్ట్స్ మీట్లో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ సత్తా చాటింది. వివిధ క్రీడా విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన కమిషనరేట్కు చెందిన అధికారులు,సిబ్బంది మొత్తం 11 పతకాలు సాధించి జోన్-3లో అగ్రస్థానాన్ని దక్కించుకున్నారు. ఈ పోటీల్లో కరీంనగర్ కమిషనరేట్ క్రీడాకారులు 2 స్వర్ణ, 4 రజత, 5 కాంస్య పతకాలు గెలుచుకుని కమిషనరేట్కు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. జోన్-3లో సిద్ధిపేట కమిషనరేట్ 5 పతకాలతో రెండో స్థానంలో, రాజన్న సిరిసిల్ల 3 పతకాలతో మూడో స్థానంలో నిలవగా, కామారెడ్డి, మెదక్ జిల్లాలు చెరో రెండు పతకాలు సాధించాయి. బాడీ బిల్డింగ్లో పీసీ పి. రాజు స్వర్ణ పతకం సాధించగా,ఏఆర్పీసీ ఎస్. నరేందర్, పీసీ ఎం.డి. వహాజుద్దీన్ రజత పతకాలు గెలుచుకున్నారు. యోగా విభాగంలో ఏఆర్పీసీ ఎ. శంకర్ స్వర్ణ పతకం సాధించారు. ఏఆర్పీసీ వి. సాయి మాధవ్ ఆర్మ్ రెజ్లింగ్లో రజత, బాక్సింగ్లో కాంస్య పతకం అందుకోగా, పీసీ జె. శ్రీనివాస్ జూడోలో కాంస్య పతకం సాధించారు. మహిళల విభాగంలో డబ్ల్యూపీసీ ఎ. స్వప్న ఆర్మ్ రెజ్లింగ్లో రజత పతకం గెలుచుకోగా, డబ్ల్యూపీసీ ఎం. అరుణ బాక్సింగ్, వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్ విభాగాల్లో మూడు కాంస్య పతకాలు సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఈ సందర్భంగా బుధవారం కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం పతక విజేతలను అభినందించారు. విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణించడం ప్రతి పోలీసు సిబ్బందికి ఆదర్శమని పేర్కొన్నారు. క్రమశిక్షణ,శారీరక దృఢత్వం, నిరంతర సాధనతోనే ఇలాంటి విజయాలు సాధ్యమవుతాయని అన్నారు. భవిష్యత్తులో రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో మరింత మెరుగైన ఫలితాలు సాధించి కమిషనరేట్కు మరింత పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

# కోర్టు మంచి నీటి రిజర్వాయర్‌ను సందర్శించిన కమీషనర్ ప్రఫుల్ దేశాయ్

**కరీంనగర్ కార్పొరేషన్, జులై15(ప్రజా జ్యోతి ):-** కరీంనగర్ నగర ప్రజలకు సురక్షితమైన తాగునీరు అందించడమే ధ్యేయంగా నగరపాలక సంస్థ నిరంతరం పని చేస్తోందని కమీషనర్ ప్రఫుల్ దేశాయ్ అన్నారు. బుధవారం రోజు నగరంలోని కోర్టు మంచి నీటి రిజర్వాయర్‌ను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి సందర్శించారు. రిజర్వాయర్ పరిధిలో గల ఏఈ కార్యాలయంపై నూతనంగా నిర్మిస్తున్న రెండవ అంతస్తు భవన నిర్మాణ పనులను తనిఖీ చేసి పరిశీలించారు. చివరి దశ పనులను త్వరగా పూర్తి అందుబాటులోకి తేవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం మంచి నీటి రిజర్వాయర్ పరిసర ప్రాంతాల్లో పర్యటించి మంచి నీటి సంపు, మోటారు పంపుల పనితీరును పరిశీలించారు. నగరంలోని ఏయే ప్రాంతాలకు ఏ విధంగా తాగునీరు సరఫరా అవుతుంది అనే విషయం పై అధికారులను సప్లై వివరాలను అడిగి తెలుసుకున్నారు. రిజర్వాయర్ పరిసరాల్లో పెరిగిన కలుపు మొక్కలను తొలగించి... పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ... నగర వ్యాప్తంగా ప్రజల త్రాగు నీటికి ఇబ్బందులు రాకుండా సమయం ప్రకారం నీటిని సరఫరా చేయాలని ఆదేశించారు. రిజర్వాయర్ పరిసరాల్లో పెరిగిన కలుపు మొక్కలను తక్షణమే తొలగించి, ఆవరణ మొత్తాన్ని పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. మంచి నీటి సంపు, మోటార్ పంపుల షెడ్డు చుట్టు పరిసరాలు శుభ్రంగా కనిపించేలా



సిమెంట్ ఫ్లోరింగ్ పనులు చేపట్టాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కు చెందిన మంచి నీటి ట్యాంకర్లు ఇతర వాహానాల కోసం ప్రత్యేక షెడ్డు నిర్మాణం కు తగిన చర్యలు తీస్కోవాలని... దీనికి సంబంధించి ప్రణాళికలు సిద్దం చేసి..పనులు ప్రారంభించేలా చర్యల్నె తీస్కోవాలని సూచించారు. ప్రజల మంచి నీటి సరఫరా విషయంలో సిబ్బంది ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఈ సతీష్, వర్క్ ఇన్ స్పెక్టర్ పర్షరాములు, రిజర్వాయర్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే కుల సంఘాల భవన నిర్మాణ పనులు ప్రారంభం

**– స్థలాన్ని పరిశీలించిన రాష్ట్ర ప్రభుత్వ విప్**
**– మూడో బ్రిడ్జి నిర్మాణ పనులను, సర్వీస్ రోడ్డు, ఫుట్ ఓవర్ బ్రిడ్జి లను పరిశీలించిన విప్**



**వేములవాడ,జులై:15:ప్రజాజ్యోతి.** వేములవాడ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మంజూరైన బీసీ భవన్,అంబేద్కర్ భవన్, క్రిస్టియన్ భవన్, ఎస్టీ భవన్,నిర్మాణ పనులు త్వరలోనే ప్రారంభం కానున్నాయని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. బుధవారం వేములవాడ పట్టణంలో ఆయా భవనాల నిర్మాణానికి స్థలాలను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు.. నాలుగు భవనాలకు ఒక్కో భవనానికి 1 కోటి 30 లక్షలు మంజూరు కేటాయించగ టెండర్లు కూడా పూర్తి కావడం జరిగింది.. భవన నిర్మాణాలకు స్థలాన్ని కేటాయించడానికి అవసరమైన ప్రక్రియలను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు విప్ సూచించారు.. సమాజంలోని అన్ని వర్గాలకు ఉపయోగపడేలా నాణ్యమైన సౌకర్యాలతో ఈ భవనాలను నిర్మించనున్నట్లు తెలిపారు. అనంతరం ఫుట్ ఓవర్ బ్రిడ్జి ,తిప్పాపూర్‌లో నిర్మాణంలో ఉన్న మూడో బ్రిడ్జి పనులను విప్ పరిశీలించారు. ప్రస్తుతం పనులు తుది దశకు చేరుకున్నాయని, త్వరలోనే ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. బ్రిడ్జి అందుబాటులోకి వస్తే పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు ప్రజల రాకపోకలు మరింత సులభతరం అవుతాయని చెప్పారు. అదేవిధంగా తిప్పాపూర్ రైతులు తమ వ్యవసాయ క్షేత్రాలకు సులభంగా చేరుకునేందుకు సర్వీస్ రోడ్డు ఎంతో ఉపయోగంగా ఉంటుందని తెలిపారు..వేములవాడ పట్టణ అభివృద్ధితో పాటు ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి అభివృద్ధి పనిని స్వయంగా పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామని విప్ తెలిపారు.

# కాంగ్రెస్ వైఫల్యాలపై పోరాటానికి సిద్ధం కండి

**– తిమ్మాపూర్ మండల అభివృద్ధికి బీజేపీ కార్యచరణ**
**– బిజెపి నేతలు రంగు భాస్కరాచారి ఇనుగోండనాగేశ్వర్ రెడ్డి**

**తిమ్మాపూర్, జులై 15 (ప్రజాజ్యోతి)** ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలు, 420 హామీలతో ప్రజలనుమభ్యపెట్టిన కాంగ్రెస్,అధికారంలోకి వచ్చి రెండున్నర ఏళ్లయినా వాటిని పూర్తిస్థాయిలో అమలు చేయలేదని, బీఆర్ఎస్ లాగే కాంగ్రెస్ కూడా ప్రజలను వంచించే ఎజెండాతో పాలన సాగిస్తోందని, రెండు పార్టీలు ఒక్కటేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు రంగు భాస్కరాచారి ఘాటుగా విమర్శించారు. భారతీయ జనతా పార్టీ తిమ్మాపూర్ మండల శాఖ అధ్యక్షులు చింతం శ్రీనివాస్ ఆధ్వర్యంలో బుధవారం రోజున కొత్తపల్లి లోని సాయిరాం గార్డెన్లో మండల కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రంగు భాస్కరాచారి , ఇనుకొండ నాగేశ్వర్ రెడ్డి లు మాట్లాడుతూ కాంగ్రెస్ వైఫల్యాలను ప్రజాక్షేత్రంలో ఎండ గట్టడానికి , పోరాటానికి సిద్ధం కావాలని , కేంద్రంలోని మోదీ ప్రభుత్వ అభివృద్ధి అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లాలని వారు పిలుపునిచ్చారు. తిమ్మాపూర్ మండల కార్యవర్గ సమావేశం లోప్రధానంగా తిమ్మాపూర్ మండలం అభివృద్ధికి ఆమడ దూరంలో ఉందని , ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి నేటి తెలంగాణ వంకు తిమ్మాపూర్ మండల అభివృద్ధిని అధికారంలో ఉన్న ఏ పార్టీ కూడా పట్టించుకోలేదని, నియోజకవర్గం దశాబ్దాలుగా అభివృద్ధికి ఆమడదూరంలో ఉందని ఆందోళన వ్యక్తం చేస్తూ రాజకీయ తీర్మానం ప్రవేశపెట్టింది. తిమ్మాపూర్ మండల రాజకీయ తీర్మానం బీజేపీ ప్రధాన డిమాండ్లుతిమ్మాపూర్ మండలంలోనిఅన్ని గ్రామాల్లో శాశ్వత ప్రాతిపదికన పంట కొనుగోలు కేంద్రాలను, అత్యాధునిక వసతులతో కూడిన మార్కెట్ యార్డును మండల కేంద్రంలో ఏర్పాటు చేయాలి. కూరగాయల సాగులో కోతుల బెడదను నివారించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలి. రైతులకు అవసరమైన ప్రోత్సాహకాలు, సబ్సిడీలను అందించాలి. ఎల్ఎండి పరిధిలోని ఫిలిగ్రీ ట్రైనింగ్ సెంటర్ ను వెంటనే వినియోగంలోకి తెచ్చి,కళాకారులకు ఉపాధి కల్పించాలి. సామాన్యులకు ఇసుక అందుబాటులో ఉండేలా, పారదర్శకమైన ఇసుక పాలసీని తీసుకురావాలి. మండలంలోని అవసరాలకు రూ. 1000 ధరకే ఇసుకను అందించాలి. ఎల్ఎండి కాలనీ సమీపంలో ఫిష్ మార్కెట్, చేపల నిల్వ కోసం కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలి. ఎల్ఎండి



కాలనీ పరిధిలోని ప్రభుత్వ భూమిని నిరు పేదలకు కేటాయించి, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను నిర్మించాలి. దశాబ్దాలుగా ఆగిపోయిన పవర్ ప్రాజెక్ట్ విషయంలో ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలి. లేనిపక్షంలో భూములను రైతులకు తిరిగి అప్పగించాలి. మండల ప్రజల మెరుగైన వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మించాలి. రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజలను మోసం చేస్తున్న తీరును ఎండగడుతూ, కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రతి గడపకూ తీసుకెళ్లడమే లక్ష్యంగా బీజేపీ తిమ్మాపూర్ మండల శాఖ కార్యాచరణ ఉండబోతుందని మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర, మాజీ మండలాధ్యక్షులు సుగుర్తి జగదీశ్వర చారి,జిల్లా ఈసీ మెంబర్ సంపత్, మండల ప్రధాన కార్యదర్శి జి. తిరుపతిరెడ్డి, గొల్లపల్లి సర్పంచ్ సౌజన్య కిషోర్, బీజేవైఎం మండల అధ్యక్షులు గడ్డం అరుణ్ ,ఎలుకపల్లి స్వామి,పటాకుల చొక్కయ్య, బుర్ర శ్రీనివాస్ గౌడ్, జాడి రాజు,బోనాల మోహన్, ఓదెలు,కిన్నెర అనిల్, చింతంలక్ష్మణ్,ప్రదీప్ రెడ్డి, కన్నంసాయి కృష్ణ, అజయ్, ప్రేమ్ చంద్, రాఘవరెడ్డి, రామిడిమహేందర్ రెడ్డి, శ్రీను, సుగుణాకర్, ఓంకార్, వెంకటేష్,రాజు జక్కోజు అనిల్, సంపత్ ,రాజు లతోపాటు బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్ర ఇన్చార్జిలు తదితరులు పాల్గొన్నారు. బిజెపి నాయకుడు దరిపెల్లి సతీష్ కుటుంబాన్ని పరామర్శించిన తిమ్మాపూర్ మండల బిజెపి నేతలు. బిజెపి నాయకుడు దరిపెల్లి సతీష్ కుమారుడు అజయ్ ఇటీవల మృత్యువాత చెందిన నేపథ్యంలో తిమ్మాపూర్ మండల బిజెపి నేతలు బుధవారం రోజున వారి కుటుంబాన్ని పరామర్శించారు. పరామర్శించిన వారిలో మండల అధ్యక్షుడు చింతం శ్రీనివాస్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర జిల్లా నాయకులు కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ రావుల శంకర్ గౌడ్ బూత్ అధ్యక్షులు కామర వెంకటేష్ కందుకూరి ఈశ్వర చారి సుద గోని శ్రీనివాస్ కామెర శ్రీనివాస్ తదితరులు ఉన్నారు..

# గుర్తు తెలియని మహిళకు రక్షణ కల్పించి ఆశ్రమంలో చేర్పింపు



**పెద్దపల్లి ప్రతినిధి, జూలై 14: ప్రజా జ్యోతి;** పెద్దపల్లి జిల్లాలోని పెద్దపల్లి గ్రామ శివారులో ఇద్దరు మహిళలు మానసిక స్థితి సరిగా లేక సంచరిస్తూ, దారిన వెళ్లే వారిని భిక్షాటన చేస్తూ జీవనం సాగిస్తున్నట్లు సమాచారం అందింది. ఈ సమాచారాన్ని అందుకున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఆదేశాల మేరకు ఫీల్డ్ రెస్పాన్స్ అధికారి శ్రీమతి స్వర్ణలత వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని, మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి అవసరమైన వైద్య పరీక్షలు, చికిత్స అందేలా చర్యలు చేపట్టారు. వైద్యుల సూచనల మేరకు, ఆమె భద్రత, సంరక్షణ మరియు సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని నల్గొండ జిల్లా, చౌటుప్పల్లోని అమ్మానాన్న ఆశ్రమంలో సురక్షితంగా చేర్పించడం జరిగింది. నిరాశ్రయులు, అనాథలు, వృద్ధులు, దివ్యాంగులు లేదా మానసిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతూ ఆపదలో ఉన్న వ్యక్తులు ఎవరైనా కనిపించినట్లయితే, వెంటనే జిల్లా సంక్షేమ శాఖకు సమాచారం అందించి వారికి అవసరమైన సేవలు అందించేందుకు సహకరించాలని జిల్లా సంక్షేమ శాఖ అధికారులు ప్రజలను కోరారు.

# కరీంనగర్ ప్రగతి నగర్ లో రోడ్డు కబ్జాల తొలగింపు.



**కరీంనగర్ కార్పొరేషన్, జులై 15 (ప్రజా జ్యోతి):-** కరీంనగర్ ప్రగతి నగర్ రోడ్ నెంబర్ 3 లో, ప్రజావాణి ఫిర్యాదులు, ప్రభుత్వ ఆదేశాల మేరకు రోడ్డును కబ్జా చేసి నిర్మించిన కట్టడాలను విజయవంతంగా తొలగించడం జరిగింది. డిజాస్టర్ టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి టౌన్ ప్లానింగ్ అధికారులు ఏసీపీ వేణు, టీపీఎస్ తేజస్విని, శ్రావణి చర్యలను పర్యవేక్షించారు.

## పెండింగ్ లో ఉన్న ఫీజు, రియంబర్స్మెంట్ ,స్కాలర్షిప్ లను విడుదల చేయాలి ;

### రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ డిమాండ్



:కొత్తపల్లి /జులై15,(ప్రజా జ్యోతి)తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా స్టూడెంట్స్ బ్లాక్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్కాలర్షిప్లు రియంబరె న్మంట్ను విడుదల చేయకుండా విద్యాసంస్థల యజమాన్యా లతో విద్యార్థిని విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతుందని దుయ్యబట్టారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యారంగానికి అనేకమైన హామీలు ఇచ్చింది అని కానీ వాటిని నేడు నెరవేర్చడంలో విఫలమైందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సురేష్, వేణు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటా వర్షపు నీటి సంరక్షణ చేపట్టాలి



మంథని, జూలై 15 (ప్రజాజ్యోతి): భారత ప్రభుత్వ జల శక్తి మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జల్ సంచయ్ జన భాగీరథ్ (జెఎస్ జెబి) 3.0 కార్యక్రమములో ప్రజలందరూ భాగస్వాములు కావాలని మంథని మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ మనోహర్ కోరారు. బుధవారం మంథని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ సిబ్బందితో ఈ సందర్భంగా ప్రతిజ్ఞ చేపించారు. అనంతరం వారు మాట్లాడుతూ వర్షపు నీటి సంరక్షణ, ఇంకుడు గుంతల ఏర్పాటు, నీటి వృథా నివారణమ భాగర్భ జలాల పెంపు, చెరువుల పరిరక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రతి ఇంటిలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలు ఏర్పాటు చేసుకుని భావితరాలకు నీటి భద్రత కల్పించాలని అన్నారు. అలాగే మంచి నీటిని వృథా చేయకుండా కుళాయిలకు ఆన్ ఆఫ్ బట్టన్ పెట్టుకోవాలని కోరారు.

### ఘనంగా మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్. ఎండి. మునీర్ జన్మదిన వేడుకలు.



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు గంగారం పెగడపల్లి తదితర గ్రామాలలో మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు ఎండి మునీర్ల జన్మదిన వేడుకలను బు ధవారం రోజున ఘనంగా నిర్వహించారు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం సమీపంలో గంగారం పెగడపల్లి తదితర గ్రామాల్లో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి. భారీ ఎత్తున బాణసంచ పేల్చారు. గంగారంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు . ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గా జన వేణ సదయ్య. వ్యవసాయ మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతిరెడ్డి. సింగిల్విండో చైర్మన్ చదువు రామచంద్రారెడ్డి .సర్పంచులు బంగారి రమేష్ .జిన్న రామచంద్రారెడ్డి . ఓల్లాల శ్రీనివాస్ గౌడ్ మిట్టపల్లి కొమురయ్య అరెల్లి రమేష్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ మండల అధ్యక్షుడు .ఎండి రహీంఖాన్ .మండల యూత్ అధ్యక్షుడు సొన్నాయి టెంకం శివరామకృష్ణ. కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొంటారు.

# ఎస్ఐఆర్ విజయవంతానికి కౌన్సిలర్లు సహకరించాలి: మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

**-పారదర్శకంగా ఓటరు జాబితా సవరణ ప్రక్రియ: వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం**

**– అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయం: చైర్మన్ పుల్కం రాజు**

**– బీఎల్వోలకు కౌన్సిలర్లు అందుబాటులో ఉండాలి: తహసీల్దార్ జయంత్**



**వేములవాడ,జులై,15:ప్రజాజ్యోతి.** వేములవాడ మున్సిపాలిటీ పరిధిలో కేంద్ర ఎన్నికల సంఘం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమాన్ని వంద శాతం విజయవంతం చేసేందుకు స్థానిక వార్డు కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు పూర్తి స్థాయిలో సహకరించాలని వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు పిలుపునిచ్చారు. బుధవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, మున్సిపల్ కమిషనర్ లోకేష్, తహసీల్దార్ జయంత్ సంయుక్త ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ పరిధిలో ఎస్ఐఆర్ కార్యక్రమ అమలు తీరు, ఓటరు జాబితా సవరణ ప్రక్రియ పురోగతిపై సుదీర్ఘంగా చర్చించి, పలు కీలక సూచనలు చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమైందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు కల్పించడమే ధ్యేయంగా ఈ ప్రత్యేక కార్యక్రమం సాగుతోందని పేర్కొన్నారు. వార్డుల్లో విధులు నిర్వహిస్తున్న బూత్ స్థాయి అధికారులు (బీఎల్వోలు), బూత్ స్థాయి ఏజెంట్లు (బీఎల్ఏలు)కు స్థానిక కౌన్సిలర్లు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ క్షేత్రస్థాయిలో అవసరమైన సహాయ సహకారాలు అందించాలన్నారు. ముఖ్యంగా 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడిని ఓటరుగా నమోదు చేయించేలా ప్రజాప్రతినిధులు చొరవ చూపాలని కోరారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఈ ప్రక్రియ మొత్తాన్ని విజయవంతంగా పూర్తి చేసేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో, బాధ్యతాయుతంగా ముందుకు సాగాలని సూచించారు. మున్సిపల్ కమిషనర్ లోకేష్ మాట్లాడుతూ.. వార్డుల వారీగా ఓటరు నమోదు, సవరణ ప్రక్రియను అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ విజయవంతానికి వార్డు అధికారులు, సిబ్బంది ప్రత్యేక శ్రద్ధ వహించాలని, క్షేత్రస్థాయిలో ఎదురయ్యే సాంకేతిక లేదా ఇతర సమస్యలను వెంటనే పైఅధికారుల దృష్టికి తీసుకురావాలన్నా రు. అనంతరం తహసీల్దార్ జయంత్ మాట్లాడుతూ.. బీఎల్వోలు ప్రతి ఇంటికీ వెళ్లి ఓటర్లకు ఎస్ఐఆర్ కార్యక్రమ విశిష్టతపై పూర్తి అవగాహన కల్పించాలని స్పష్టం చేశారు. ఓటరు జాబితాలో పేర్ల నమోదు, తప్పుల సవరణ, చిరునామాల మార్పుతో పాటు మరణించిన వారి వివరాల తొలగింపు ప్రక్రియను అత్యంత పారదర్శకంగా, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయి పరిశీలన ద్వారానే ఖచ్చితమైన ఓటరు జాబితాను రూపొందించడం సాధ్యమవుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, స్థానిక కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మున్సిపల్ మేనేజర్ సంపత్ రెడ్డి, ఎస్ఐఆర్ మాస్టర్ ట్రైనర్ శ్రీధర్, రెవిన్యూ ఇన్స్పెక్టర్లు శ్రీనివాస్, శ్రీధర్, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# స్థానికులకు మానేరు ఇసుక అందించాలి: బీజేపీ నిరసన



**జమ్మికుంట, జూలై 15 ( ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండల ప్రజలకు మానేరు ఇసుకను తక్కువ ధరకు, సులభంగా అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంటలో బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో తహశీల్దార్ కార్యాలయం ఎదుట బుధవారం నిరసన చేపట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం, స్థానిక ఎమ్మెల్యేకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం బీజేపీ పట్టణ అధ్యక్షుడు కొలకాని రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం శ్రీనివాస్లు డిప్యూటీ తహసీల్దార్కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పది రోజుల క్రితం గాంధీ చౌరస్తాలో మానేరు ఇసుకను స్థానికులకు అందుబాటులోకి తేవాలని నిరసన చేపట్టినా ప్రభుత్వం, అధికారులు స్పందించలేదని విమర్శించారు. తనుగుల, విలాసాగర్ ప్రాంతాల నుంచి ఇసుకను ఇతర జిల్లాలకు తరలిస్తూ, స్థానిక ప్రజలు మాత్రం బ్లాక్ మార్కెట్లో అధిక ధరలకు కొనుగోలు చేయాల్సిన పరిస్థితి నెలకొందని ఆరోపించారు. స్థానిక ప్రజలకు వారంలోగా ఇసుక సరఫరా ప్రారంభించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ ప్రధాన కార్యదర్శి కైలాసకోటి గణేష్, కొర రవీందర్, అప్పం మధు, గుర్రం పరుశురాం, అడువాల శ్రీధర్, కేస స్వరూప్, ఆకుల తిరుపతి, పోచయ్య, తుర్పాటి శంకర్, ఉడుగుల మహేందర్, సమ్మిరెడ్డి, బొజ్జ శరత్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లపై గోవులను వదిలేస్తే గోశాలకు తరలిస్తాం: కౌన్సిలర్ ఒగ్గు రమేష్

**జమ్మికుంట, జూలై 15 (ప్రజాజ్యోతి ) :**జమ్మికుంట మున్సిపల్ పరిధిలో గోవులను రోడ్లపై విచ్చలవిడిగా వదిలేయడం వల్ల ప్రజలకు ఇబ్బందులు, ప్రమాదాలు ఎదురవుతున్నాయని 28వ వార్డు కౌన్సిలర్ ఒగ్గు రమేష్ అన్నారు. గోవుల యజమానులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. 28వ వార్డులో ఓ ఆవు రోడ్డుపై ప్రసవ వేదనతో ఇబ్బంది పడుతుండగా సమాచారం అందుకున్న కౌన్సిలర్ వెంటనే అక్కడికి చేరుకుని మున్సిపల్ సిబ్బంది, పశువైద్య అధికారిని రప్పించి సురక్షితంగా ప్రసవం జరిగేలా చర్యలు చేపట్టారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, పశువులను రోడ్లపై వదిలేస్తే వాటిని గోశాలకు తరలించే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజల భద్రతతో పాటు పశువుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని యజమానులు తమ గోవులను సక్రమంగా సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగి శ్రీకాంత్తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# టి. డబ్ల్యూ. జె. ఎఫ్ సంఘాన్ని చీల్చే ప్రయత్నాలు ఫలించవు, జర్నలిస్టుల విశ్వాసమే టి డబ్ల్యూ. జె. ఎఫ్ బలం

**వేములవాడ,జులై,15:ప్రజాజ్యోతి.** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి. డబ్ల్యూ. జె. ఎఫ్ ) గత 16 సంవత్సరాలుగా తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం, సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడుతున్న ఏకైక ఉద్యమ సంఘం. రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల కోసం ఎన్నో ధర్నాలు, నిరసనలు, ఆందోళనలు నిర్వహించి ప్రభుత్వం దృష్టికి సమస్యలను తీసుకెళ్లింది. ఐఅండ్ పీఆర్ కార్యాలయం ముట్టడి, ఛలో అసెంబ్లీ, సచివాలయం ముట్టడి– అరెస్టులు, కలెక్టరేట్‌ల వద్ద నిరసనలు వంటి ఆందోళన కార్యక్రమాలు ఇటీవల చేపట్టి ఇప్పుడు 27న"ఛలో పార్లమెంట్" కార్యక్రమం చేపట్టబోతుంది. ఈ ఉద్యమాలన్నీ కూడా పోరాట స్ఫూర్తితో చేపట్టిన కార్యక్రమాలే. అయితే ఇటీవల సంఘం నుంచి క్రమశిక్షణా చర్యల నేపథ్యంలో బహిష్కరణకు గురైన కొందరు వ్యక్తులు, తమ ఉనికిని చాటుకునేందుకు టి. డబ్ల్యూ. జె. ఎఫ్ చేపట్టిన కార్యక్రమాలనే అనుకరిస్తూ జర్నలిస్టుల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేయడం బాధాకరం. సంఘం పేరును పోలిన పేర్లతో, అదే తరహా కార్యక్రమాలను ప్రకటించడం ద్వారా జర్నలిస్టులను గందరగోళానికి గురిచేయడం సరైన విధానం కాదు. ఎవరైనా కొత్త సంఘాన్ని ఏర్పాటు చేసుకోవడం వారి హక్కు. తమ సిద్ధాంతాలతో, తమ కార్యాచరణతో జర్నలిస్టుల మద్దతు సంపాదించుకోవచ్చు. కానీ గత 16 సంవత్సరాలుగా వేలాది మంది జర్నలిస్టుల విశ్వాసంతో ఎదిగిన టి. డబ్ల్యూ. జె. ఎఫ్ ను బలహీనపర్చేందుకు లేదా విభజించేందుకు చేసే ప్రయత్నాలు ఎప్పటికీ ఫలించవు. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ అనేది మామిడి సోమయ్య నాయకత్వంలో కొనసాగుతున్న అధికారిక సంఘం. ఈ సంఘం భారతదేశంలో అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐ. ఎఫ్. డబ్ల్యూ. జె )కు అధికారిక అనుబంధంగా కొనసాగుతోంది. ఈ వాస్తవాన్ని ఎలాంటి తప్పుడు ప్రచారాలు మార్చలేవు. సంఘంలో బాధ్యతలు నిర్వహించిన కొందరు వ్యక్తులు, సంఘం రాజ్యాంగానికి విరుద్ధంగా అధ్యక్షుడి స్థానంలో యాక్టింగ్ ప్రసిడెంట్ ను పెట్టి యాక్టింగ్ చేయడం, వ్యక్తిగత ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వడం, సంఘ నిర్ణయాలను ధిక్కరించడం వంటి కారణాలతో క్రమశిక్షణా చర్యలకు గురయ్యారు. అనంతరం అదే వ్యక్తులు సంఘం పేరును ఉపయోగిస్తూ ప్రత్యామ్నాయ కార్యక్రమాలు ప్రకటించడం జర్నలిస్టుల్లో అయోమయాన్ని కలిగించే ప్రయత్నమే తప్ప, జర్నలిస్టుల ప్రయోజనాలకు ఉపయోగపడేది కాదు. టి. డబ్ల్యూ. జె. ఎఫ్ లో కష్టపడి పనిచేసే ప్రతి జర్నలిస్టుకు తగిన గుర్తింపు లభిస్తుంది. సంఘం కోసం నిజాయితీగా శ్రమించిన వారిని ప్రోత్సహించడం మా సంప్రదాయం. వ్యక్తిగత అభిరుచులు, వర్గపోకడలు లేదా ఏ ఒక్క మీడియా సంస్థకు ప్రాధాన్యం ఇచ్చే విధానం మా సంఘంలో లేదు. సమిష్టి ప్రయోజనాలే మా లక్ష్యం. ఇటీవల జరిగిన రాష్ట్ర కార్యవర్గ సమావేశానికి రాష్ట్రవ్యాప్తంగా భారీ సంఖ్యలో ప్రతినిధులు హాజరుకావడం, సంఘంపై జర్నలిస్టుల విశ్వాసానికి నిదర్శనం. త్వరలో జరగనున్న రాష్ట్ర మహాసభ కూడా అదే ఐక్యతను మరింత బలపరుస్తుంది. జర్నలిస్టు మిత్రులు ఎలాంటి దుష్ప్రచారాలను నమ్మకుండా, అధికారికంగా టి. డబ్ల్యూ. జె. ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య గారు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ గారి పేర్లతో విడుదలయ్యే ప్రకటనలనే అధికారికంగా పరిగణించాలి. సంఘాన్ని చీల్చే ప్రయత్నాలు తాత్కాలికమే. కానీ జర్నలిస్టుల ఐక్యత శాశ్వతం. తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జర్నలిస్టుల హక్కుల కోసం గతంలో ఎలా పోరాడిందో, భవిష్యత్తులో కూడా అదే నిబద్ధతతో ముందుకు సాగుతుంది. సంఘం ఐక్యతే మా బలం... జర్నలిస్టుల హక్కుల పరిరక్షణే మా ధ్యేయం.

# మాచనపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి జాతీయ స్థాయి నాణ్యత గుర్తింపు దిశగా అడుగు

**జమ్మికుంట, జూలై 15 (ప్రజాజ్యోతి ):** జమ్మికుంట మండలం మాచనపల్లి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరం (పల్లె దవాఖాన)కు జాతీయ స్థాయి నాణ్యత గుర్తింపు సర్టిఫికేషన్ కోసం నేషనల్ క్వాలిటీ అసెస్‌మెంట్ బృందం బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మూల్యాంకనం నిర్వహించింది. ఆరోగ్య మందిరంలో అందిస్తున్న వైద్య సేవలు, మందుల లభ్యత, మౌలిక సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు తదితర అంశాలను జాతీయ బృందం పరిశీలించింది. ప్రమాణాలకు అనుగుణంగా సేవలు అందుతున్నాయని, త్వరలో జాతీయ స్థాయి నాణ్యత గుర్తింపు సర్టిఫికెట్ లభించే అవకాశముందని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రభుదాస్ మాట్లాడుతూ, హుజూరాబాద్ డివిజన్ పరిధిలోని అన్ని సబ్ సెంటర్లకు జాతీయ స్థాయి నాణ్యత గుర్తింపు వచ్చేలా ప్రత్యేక కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ టీం ఎన్‌హెచ్‌ఎస్‌ఆర్‌సీ అసెసర్లు డాక్టర్ జయేశ్, డాక్టర్ లక్ష్మి, క్వాలిటీ నోడల్ ఆఫీసర్ డాక్టర్ సనా జవేరియా, డాక్టర్ కార్తీక్, డాక్టర్ మహొన్నత్ పటేల్, సీహెచ్‌వో దిలీప్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డీపీవో స్వామి, జిల్లా హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్, క్వాలిటీ నోడల్ అసిస్టెంట్ నాగరాజు, క్వాలిటీ యూనిట్ అఖిల్, సూపర్వైజర్ సదానందం, ఏఎన్ఎంలు సావిత్రి, శ్యామల, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## టిఆర్ఎస్ సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జిగా మజీద్ నియామకం

**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి జూలై 15 (ప్రజాజ్యోతి)** రాజన్న సిరిసిల్ల జిల్లా తెలంగాణ రక్షణ సేన నియోజకవర్గ ఇన్చార్జిగా ఎండి మజీద్ ను నియమిస్తూ తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధ్యక్షురాలు కవితక్క ఉత్తర్వులు జారీ చేశారు, ఈ మేరకు మజీద్ కవితక్కకు కృతజ్ఞతలు తెలిపారు, ఈ సందర్భంగా మజీద్ మాట్లాడుతూ తనకు రాజన్న సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను తన భుజస్కందాలపై వేసుకొని టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సహకారంతో జిల్లా వ్యాప్తంగా పార్టీని అభివృద్ధి పరుస్తానని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు, ఇన్చార్జి బాధ్యతలు స్వీకరించిన మజీద్ కు టీఆర్ఎస్ పార్టీ నాయకులు కదిరె భాస్కర్ గౌడ్, జావీద్, బైరి రాజు, అశోక్, లాల్ మొహమ్మద్, లాస్య, రేణుక, మ ల్లవ్వ, వీర్నపల్లి నాయకులు వినోద్, శ్రీహరి, భూషంకర్, మం ాబూబ్, ఎ ేములవాడ మండల నాయకులు కనుకయ్య, సయ్యద్ గౌస్, పుష్పలత, అంజమ్మ, హాజీ, సాయి చాంద్, సిద్దు, బన్నీ, పాషా, సాయి, వినోద్, ఎన్నిక సందర్భంగా కేక్ కట్ చేయించి శాల్వాలు కప్పి సంబరాలు జరుపుకున్నారు.



# సహకార సంఘానికి అశోక్ కుమార్ చేసిన సేవలు చిరస్మరణీయం

**– మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్**



**మంథని, జూలై 15 (ప్రజాజ్యోతి):** పీఏసిఎస్ కార్యదర్శి స్వర్గీయ మామిడాల అశోక్ కుమార్ సహకార సంఘానికి చేసిన సేవలు చిరస్మరణీయమని మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ అన్నారు. గోదావరిఖని తిరుమల్ నగర్‌లో నిర్వహించిన పీఏసిఎస్ కార్యదర్శి కీ. శే. మామిడాల అశోక్ కుమార్ తొమ్మిదవ రోజు కార్యక్రమానికి మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, సంఘ డైరెక్టర్లు రావికంటి సతీష్ కుమార్, లెక్కల కిషన్ రెడ్డి, దేవళ్ళ విజయ్ కుమార్, సంఘ సిబ్బంది హాజరై, అశోక్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ మామిడాల అశోక్ కుమార్ సహకార సంఘ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారని, వారి సేవలు సహకార రంగానికి ఎల్లప్పుడూ చిరస్మరణీయంగా నిలిచిపోతాయని అన్నారు. వారి అకాల మరణం సహకార రంగానికి తీరని లోటని పేర్కొంటూ, భగవంతుడు వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## నీరు లేక ఎండిపోయిన వరద కాలువలు.. సాగునీటి కోసం రైతుల ఎదురుచూపులు



**మెట్‌పల్లి, జూలై 15, ప్రజాజ్యోతి:** మెట్‌పల్లి పట్టణం పరిసర ప్రాంతాల్లో ఉన్న వరద కాలువలు నీటి ప్రవాహం లేక పూరిగా ఎండిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షాకాలం ప్రారంభమైనప్పటికీ కాలువల్లో నీరు అందకపోవడంతో సాగు చేసిన పంటలు ఎండిపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రాంతంలోని పలు గ్రామాల రైతులు సాగునీటి కోసం వరద కాలువలపైనే ఆధారపడుతుంటారు. అయితే ప్రస్తుతం కాలువల్లో చుక్క నీరు కూడా లేకపోవడంతో వరి, మొక్కజొన్న, పత్తి తదితర పంటలకు నీటి కొరత ఏర్పడి దిగుబడిపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి నెలకొంది. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు, కూలీల ఖర్చులతో పెట్టుబడులు పెట్టిన రైతులు పంటలను ఎలా కాపాడుకోవాలో తెలియక ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం, సాగునీటి శాఖ అధికారులు వెంటనే స్పందించి సంబంధిత కాలువలకు నీటి విడుదల చేపట్టాలని రైతులు కోరుతున్నారు. అవసరమైతే ప్రత్యామ్నాయంగా నీటి సరఫరా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. రైతుల కష్టాలను దృష్టిలో ఉంచుకుని అధికారులు తక్షణ చర్యలు తీసుకోకపోతే వేల ఎకరాల పంట నష్టపోయే ప్రమాదం ఉందని రైతులు హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి వరద కాలువల్లో నీటి ప్రవాహం పునరుద్ధరించి రైతాంగాన్ని ఆదుకోవాలని స్థానికులు, రైతులు కోరుతున్నారు.

## బీఆర్ఎస్ ఆరోపణలు రాజకీయ ప్రేరేపితమే: కాంగ్రెస్ నేతలు



**మెట్‌పల్లి, జూలై 15, ప్రజా జ్యోతి:** మెట్‌పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా రాజకీయ ప్రేరేపితమైనవని, ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నమేనని విమర్శించారు. ఎల్‌నినో ప్రభావంతో రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, దీనికి ప్రభుత్వాన్ని బాధ్యులను చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎరువులు, పంట కొనుగోళ్లు, సంక్షేమ పథకాల అమలులో ప్రాధాన్యత ఇస్తోందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీలో నిర్మాణాత్మక సూచనలు చేయకుండా రాజకీయ విమర్శలకు పరిమితమవుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో మాజీ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఖుతుబుద్దీన్ పాషా, నల్లూరి సాగర్, ఇప్పపల్లి గణేష్, వంగ అశోక్ యాదవ్, మొగిలి రాజేందర్, సమీర్ సర్కార్, అన్వర్ తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## నారు దశలోనే మొగిపురుగును అరికట్టాలి



**కథలాపూర్, జులై 15(ప్రజాజ్యోతి):** నారు దశలోనే మొగిపురుగును అరికట్టాలని రైతులకు మండల వ్యవసాయ విస్తీరణ అధికారులు సూచించారు. మండలంలోని దుంపేట, బొమ్మన, పోసానిపేట, ఇప్పపెల్లి గ్రామాల్లో బుధవారం వ్యవసాయ విస్తరణ అధికారులు వరి నారుమడులను సందర్శించారు. ఈ సందర్భంగా వరి నాటు వేస్తున్న రైతులకు వరి కాండం తొలుచు పురుగు (మొగి పురుగు) నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. ప్రధాన పొలంలో నాట్లు వేసే ముందు నారు కొనలను తుంచి నాటువేయడం వల్ల కాండం తొలుచు పురుగు ఉధృతిని గణనీయంగా తగ్గించవచ్చని తెలిపారు. పురుగు ఉధృతిని తగ్గించేందుకు ఒక ఎకరానికి సరిపడే నారుమడికి 80 గ్రాముల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేయాలని సూచించారు. అలాగే క్లోరాంతానిలిప్రోల్ 18.5 శాతం ఎస్‌సీ మందును లీటరు నీటికి 0.3 మిల్లీలీటర్ల చొప్పున కలిపి నారు పీకే ఒకటి, రెండు రోజుల ముందు పిచికారీ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు సంధ్యారాణి, సుష్మశ్రీ, మౌనిక, రాఘవేంద్రతో పాటు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్‌లో యువత ముందడుగు..
# గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న యువకులు

**కథలాపూర్, జూలై 15:** స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) కార్యక్రమంలో గ్రామీణ యువత కీలక పాత్ర పోషిస్తోంది. ఓటర్లకు ఎస్ఐఆర్‌పై అవగాహన కల్పిస్తూ, అవసరమైన ఫారంలను పూర్తి చేయడంలో యువకులు స్వచ్ఛందంగా సహకారం అందిస్తున్నారు. బుధవారం మండలంలోని కలికోటలో గ్రామ యువకులు ఇంటింటికీ వెళ్లి ఓటర్ల వివరాలను సేకరించడం, దరఖాస్తులను నింపించడం వంటి కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు. మరోవైపు, బీఎల్ఓలు ఫోన్ ద్వారానే ఓటర్లను సంప్రదిస్తూ ఫారంల సమర్పణపై సూచనలు చేస్తున్నారు. అయితే, మరోవైపు కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ పలువురు ఓటర్లకు ఎస్ఐఆర్ ఫారాలు అందకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఇదిలా ఉండగా ఎస్ఐఆర్ ధరఖాస్తు ఫారంలు సమర్పించడం బుధవారం నాటికే చివరి రోజే అంటూ మైకుల ద్వారా ప్రచారం చేస్తూ ఓ గ్రామంలో ఓటర్లను గందరగోళానికి గురిచేశారు. ప్రజాప్రతినిధులు ఇప్పటికైనా బాధ్యతాయుతంగా వ్యవహరించి గ్రామాల్లో ఎస్ఐఆర్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు



ముందుకు రావాలని ఓటర్లు కోరుతున్నారు. గ్రామాల్లో కేవలం మైకుల ద్వారా ఫారంలను పూర్తి చేసి సమర్పించాలని సూచించడం మాత్రమే కాకుండా, వృద్ధులు, నిరక్షరాస్యులు, సాంకేతిక పరిజ్ఞానం లేని వారికి ప్రత్యేకంగా సహాయక కేంద్రాలు ఏర్పాటు చేసి అవసరమైన సహాయ సహకారాలు అందించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఎస్ఐఆర్ ప్రక్రియ విజయవంతం కావాలంటే అధికారులు, ప్రజాప్రతినిధులు, యువత సమన్వయంతో పనిచేయాల్సిన అవసరం ఉందని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# విద్యార్థినుల ఆరోగ్య సంరక్షణే ఉజ్వల భవిష్యత్తుకు పునాది

### – పిల్లల వైద్యుడు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి

**గొల్లపెల్లి జులై15 ప్రజాజ్యోతి** గొల్లపెల్లి మండల కేంద్రం లోని కేజీబీవీలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా ఆరోగ్య విద్యా అవగాహన సదస్సురెండు గంటల పాటు విద్యార్థినులతో ముఖాముఖిగా వైద్యుల సంభాషణ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి లయన్స్ క్లబ్ నిరంతర తోడ్పాటు ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ విద్యార్థి దశలో చదువు ఎంత ముఖ్యమో శారీరక మరియు మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యమని ఈ రెండూ సమపాళ్లలో ఉన్నప్పుడే అనుకున్న లక్ష్యాలను సాధించగలరని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు బుధవారం గొల్లపల్లి మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల కేజీబీవీ ఆవరణలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థినుల ఆరోగ్యం ఉజ్వల భవిష్యత్తుపై ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి దాదాపు రెండు గంటల పాటు విద్యార్థినులతో ఎంతో ఆత్మీయంగా ముఖాముఖి ఇంటరాక్ట్ మాట్లాడారు చదువులో రాణించడానికి ఒత్తిడిని ఎలా జయించాలి జ్ఞాపకశక్తిని ఎలా పెంపొందించుకోవాలి కౌమార దశలో ఎదురయ్యే శారీరక మార్పులు ఆరోగ్య సమస్యలపై విద్యార్థినులకు ఎంతో సరళంగా అద్భుతంగా వివరించారు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ పోషకాహారం తీసుకుంటూ లక్ష్యాల వైపు ఎలా అడుగులు వేయాలో దిశానిర్దేశం చేస్తూ విద్యార్థినుల సందేహాలను నివృత్తి చేశారు




**సేవే మార్గం విద్యార్థుల భవిష్యత్తే మా లక్ష్యం**

కార్యక్రమానికి అధ్యక్షత వహించిన లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొమ్మెన కుమార్ మాట్లాడుతూ వీ సర్వ్ సేవే పరమావధి అనే ఏకైక నినాదంతో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ పనిచేస్తోందని గుర్తుచేశారు సమాజానికి సేవ చేయడంలో ముఖ్యంగా మన రేపటి పౌరులైన విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దడంలో లయన్స్ క్లబ్ ఎల్లప్పుడూ ముందుంటుందని గర్వంగా ప్రకటించారు ప్రభుత్వ పాఠశాలల ప్రగతికి మౌలిక వసతుల కల్పనకు తమ క్లబ్ తరపున నిరంతరం తోడ్పాటునందిస్తావని భరోసా ఇచ్చారు ఇంతటి మంచి కార్యక్రమానికి పూర్తి సహకారం అందించిన కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ పద్మ గారికి ఇన్చార్జి ప్రిన్సిపల్ భానుప్రియ శైలజ గారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కార్యక్రమ నిర్వాహకులు లయన్స్ క్లబ్ కార్యదర్శి మహంకాళి చంద్రశేఖర్ కోశాధికారి సట్ట సురేష్ మాజీ ప్రెసిడెంట్ ముస్కు కరుణాకర్ రెడ్డి మాజీ కార్యదర్శి సాయిని నరహరి ఇతర క్లబ్ సభ్యులు పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థినులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కల్లూరులో వన మహోత్సము

**(కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 15)** కోరుట్ల మండలంలోని కల్లూరు గ్రామంలో వాన మహోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మొక్కలను నాటారు ఈ సందర్భంగా సర్పంచ్ చిట్నేని లతా రమేష్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు తమవంతుగా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడుకోవాలని సూచించారు మొక్కల వల్ల మానవాళికి ఎంతో ఉపయోగముందన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగస్వామి, వార్డు సభ్యులు తర్ర సునీత, రామగిరి శ్రీధర్, చిట్నేనీ శైలజ, సంకే స్రవంతి, గజం గంగాధర్, చిట్నేని జగన్, వనతడుపుల పెద్ది రాజు, మహిళా సోదరీమణులు, గ్రామ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# కోరుట్ల రాజకీయాల్లో సేవా నాయకుడి కొత్త అధ్యాయం..!

- జూలై 19న తెలంగాణ రక్షణ సేనలో చేరనున్న అజారుద్దీన్
- కల్వకుంట్ల కవిత సమక్షంలో కావేరి గార్డెన్స్‌లో అధికారిక చేరిక
- సేవా కార్యక్రమాలతో గుర్తింపు పొందిన అజార్ భాయ్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడి రాజకీయ ప్రయాణం ప్రారంభం



**కోరుట్ల, జూలై 15 ప్రజాజ్యోతి** జగిత్యాల జిల్లాలో సేవా కార్యక్రమాల ద్వారా ప్రత్యేక గుర్తింపు పొందిన అజార్ భాయ్ వెల్ఫేర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు అజారుద్దీన్ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నారు. ఈ నెల 19వ తేదీన కోరుట్ల పట్టణంలోని కావేరి గార్డెన్స్‌లో నిర్వహించనున్న భారీ సభలో తెలంగాణ రక్షణ సేన పార్టీలో కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో అధికారికంగా చేరనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమానికి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, సామాజిక సంస్థల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరుకానున్నట్లు సమాచారం.

**- సేవే తన బాటగా సాగిన ప్రయాణం**

అజారుద్దీన్ గత కొన్నేళ్లుగా అజార్ భాయ్ వెల్ఫేర్ ఫౌండేషన్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల్లో విశేష ఆదరణ పొందారు. ముఖ్యంగా ఆర్థిక ఇబ్బందులతో ఉన్న నిరుపేద కుటుంబాల అమ్మాయిల వివాహాలకు ఆర్థిక సహాయం, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న పేద రోగులకు వైద్య ఖర్చుల కోసం సహకారం, అత్యవసర పరిస్థితుల్లో కుటుంబాలకు చేయూత అందించడం వంటి కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తున్నారు.

**- క్రీడాకారులకు అండగా.. యువతకు ప్రోత్సాహంగా**

సామాజిక సేవతో పాటు యువత అభివృద్ధిపైనా ప్రత్యేక దృష్టి సారించిన అజారుద్దీన్, గ్రామీణ ప్రాంతాల క్రీడాకారులకు క్రీడా సామగ్రి అందించడం, టోర్నమెంట్లకు ప్రోత్సాహం ఇవ్వడం, ప్రతిభావంతులైన యువతను ప్రోత్సహించడం వంటి కార్యక్రమాల ద్వారా మంచి గుర్తింపు పొందారు. విద్యార్థులకు, యువతకు అవసరమైన సందర్భాల్లో ఆర్థిక సహాయం అందిస్తూ ఆదర్శంగా నిలిచారు.

**- జగిత్యాల జిల్లాలో ప్రత్యేక గుర్తింపు**

అజార్ భాయ్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవా కార్యక్రమాల వల్ల అజారుద్దీన్‌కు జగిత్యాల జిల్లాలో మంచి పేరు వచ్చింది. కుల, మత, రాజకీయాలకు అతీతంగా అవసరంలో ఉన్న ప్రతి ఒక్కరికి సహాయం చేయాలనే లక్ష్యంతో ఆయన ముందుకు సాగుతున్నారు. అందుకే ఆయన రాజకీయ ప్రవేశం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది.

**- సమాజంలో మార్పు కోసం రాజకీయాల్లోకి**

ఈ సందర్భంగా అజారుద్దీన్ మాట్లాడుతూ, "సమాజంలో సానుకూల మార్పు తీసుకురావాలనే సంకల్పంతోనే రాజకీయాల్లోకి వస్తున్నాను. ఇప్పటి వరకు సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అండగా నిలిచాను. ఇక రాజకీయ వేదికపై మరింత విస్తృత స్థాయిలో ప్రజలకు సేవ చేయాలనేది నా లక్ష్యం. ముఖ్యంగా నిరుపేదలకు ఆర్థిక సహాయం, యువతకు అవకాశాలు, సామాజిక న్యాయం కోసం నిరంతరం కృషి చేస్తాను" అని తెలిపారు.

**- 19వ తేదీ సభపై భారీ ఆసక్తి**

కావేరి గార్డెన్స్‌లో జరగనున్న తెలంగాణ రక్షణ సేన చేరిక సభపై ఇప్పటికే కోరుట్లతో పాటు జగిత్యాల జిల్లా వ్యాప్తంగా ఆసక్తి నెలకొంది. అజారుద్దీన్ అభిమానులు, సేవా కార్యక్రమాల లబ్ధిదారులు, యువత పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమానికి హాజరయ్యే అవకాశం ఉందని తెలుస్తోంది.

**- రాజకీయాల్లో సేవా భావనకు కొత్త రూపం**

సేవా కార్యక్రమాలతో ప్రజల మన్ననలు పొందిన అజారుద్దీన్ రాజకీయాల్లోకి రావడం ద్వారా ప్రజా సమస్యల పరిష్కారానికి మరింత బలమైన వేదిక లభిస్తుందని ఆయన అనుచరులు భావిస్తున్నారు. సేవను రాజకీయాలతో మేళవిస్తూ ప్రజలకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో ఆయన ప్రారంభిస్తున్న ఈ కొత్త రాజకీయ ప్రయాణం కోరుట్ల రాజకీయాల్లో కొత్త చర్చకు దారితీసింది.

# పచ్చదనమే పర్యావరణ పరిరక్షణకు పునాది

## - ఎంపిడివో రామకృష్ణ




**కోరుట్ల రూరల్, ప్రజా జ్యోతి, జూలై 15)** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం--2026 కార్యక్రమంలో భాగంగా కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామంలోని శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర మహిళా గ్రామైక్య సంఘం ఆవరణలో బుధవారం గ్రామ సర్పంచ్ ద్యాగ గంగాధర్, ఎంపీడీవో రామకృష్ణ కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ ద్యాగ గంగాధర్ మాట్లాడుతూ, నేడు నాటే ప్రతి మొక్క రేపటి తరాలకు ఆక్సిజన్‌ను అందించే జీవనాధారమని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, వన మహోత్సవం స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాల్లో కనీసం ఒక మొక్కనైనా నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీడీవో రామకృష్ణ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన వన మహోత్సవ కార్యక్రమాన్ని ప్రతి గ్రామంలో విజయవంతం చేయాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. మొక్కలు నాటడమే కాకుండా వాటి సంరక్షణకు కూడా సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. పచ్చదనం పెరిగితేనే పర్యావరణ సమతుల్యత కాపాడబడుతుందని, ప్రతి కుటుంబం కనీసం ఒక మొక్కను నాటి భావితరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పిట్టల రాజేశ్వరి, వార్డు సభ్యులు రైసా, శివ, సతీష్, రాధా, శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయ కమిటీ చైర్మన్ కటుకం రాజేష్ నేత, మాజీ ఉప సర్పంచ్ రవీందర్ రెడ్డి, మహిళా సంఘం అధ్యక్షురాలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, మహిళలు, గ్రామస్థులు పాల్గొన్నారు. కార్యక్రమం ముగింపులో పాల్గొన్న వారంతా మొక్కలను నాటి వాటి సంరక్షణకు కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాల పంపిణీ

- విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది.. పుస్తకాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్
- తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలతో విద్యార్థులకు నాణ్యమైన విద్యకు మరింత ప్రోత్సాహం



**కోరుట్ల, జూలై 15 ప్రజాజ్యోతి** కోరుట్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం విద్యార్థినులు, విద్యార్థులకు తెలంగాణ ప్రభుత్వం అందజేస్తున్న ఉచిత పాఠ్య పుస్తకాలను ఘనంగా పంపిణీ చేశారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు పుస్తకాలను అందజేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ గౌసూర్ రెహమాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పాఠ్య పుస్తకాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరచాలని సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిరంతర శ్రమతో ముందుకు సాగితే జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని అన్నారు. విద్యార్థులు కళాశాల అధ్యాపకుల మార్గదర్శకత్వాన్ని పాటిస్తూ మంచి ఫలితాలు సాధించి కళాశాలకు, తల్లిదండ్రులకు, సమాజానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను అందించడం ద్వారా ఆర్థిక భారం తగ్గించడంతో పాటు నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేస్తోందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని ప్రతి విద్యార్థి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ గంగాప్రసాద్, అధ్యాపకులు ఇమ్రాన్ ఖాన్, హబీబ్, సంధ్య, స్వరూపతో పాటు కళాశాల కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత



**ఎండపల్లి, జులై 15, ప్రజా జ్యోతి** అనారోగ్యంతో అకాల మరణం పొందిన చిరకాల స్నేహితుని కుటుంబానికి అండగా వేం ఉన్నామంటూ ముందుకువచ్చి స్నేహం అన్న మాటకు సరైన నిర్వచనాన్ని అందించారు సాటి పూర్వ విద్యార్థి మిత్రులు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండ లం కొత్తపేట గ్రామానికి చెందిన కోమటిపల్లి అశోక్ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న 1995- 96 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు తమవంతుగా మిత్రుని కుటుంబానికి అండగా నిలవాలని సంకల్పించారు. రూ. 63000 సేకరించిన కుటుంబ సభ్యులకు అందజేశారు, ఈ సందర్భంగా పలువురు స్నేహితులు మాట్లాడుతూ ఈ లోకంలో స్నేహానికి మించిన బంధం మరొకటి లేదని అందరితో మమేకమై కలివిడిగా కష్టసుఖాల ను పాలుపంచుకునే ఆప్తమిత్రుడు దూరం అవడం చాలా బాధాకరమన్నారు భౌతికంగా మా మధ్య లేకపోయినా అతని భావాలు మాపై చూపించిన ఆదరాభిమానాలు ఏనాటికి చెరగని జ్ఞాపకాలుగా మధ్య ఉంటాయన్నారు మిత్రుడు అశోక్ కుటుంబానికి ఎల్లవేళలా తమ వంతుగా పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో, మిత్ర బృందం బ్రహ్మానందం, రవీందర్ ,సంతోష్ కుమార్ రాజేశం ఎండి రఫీక్ గంగాధర్ కౌశిక్ కుమార్ రాజమౌళి రవీందర్ నగేష్ తదితరులు పాల్గొన్నారు,

## ప్రభుత్వ భూములు అర్హులకు పంపిణీ చేయాలి



కొడిమ్యాల, జూలై 15,(ప్రజాజ్యోతి): మండలం రాంసాగర్ గ్రామ శివారులో సర్వే నంబర్లు 545, 551లో ఉన్న 22 ఎకరాల ప్రభుత్వ భూమిని అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని సర్పంచ్ నీలగిరి గంగారావు ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం గ్రామస్తులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ, భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకునే ప్రక్రియలో సహకరించిన అధికారులు, ప్రభుత్వ యంత్రాంగానికి కృతజ్ఞతలు తెలిపారు. స్వాధీనం చేసుకున్న భూములకు హద్దులు ఏర్పాటు చేసి, అర్హులైన లబ్ధిదారులకు త్వరితగతిన పంపిణీ చేయాలని జిల్లా కలెక్టర్‌ను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మహేష్, సత్తయ్య, కమలాకర్, జితేందర్, బుజ్జవ్వ, మధు తదితర గ్రామస్తులు పాల్గొన్నారు.

## 24 గంటల్లోనే హత్య కేసు ఛేదించిన పోలీసులు

### పాత కక్షలు,భూ వివాదమే హత్యకు కారణం

కొడిమ్యాల, జూలై 15,(ప్రజాజ్యోతి): మండలం డబ్బుతిమ్మయపల్లి




గ్రామంలో వృద్ధుడు కాంపల్లి హనుమయ్య హత్య కేసులో పరారీలో ఉన్న నిందితుడిని పోలీసులు 24 గంటల్లోనే అరెస్ట్ చేశారు. మంగళవారం హత్య అనంతరం పరారైన నిందితుడు బుధవారం దొంగలమర్రి చెక్‌పోస్ట్ వద్ద వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులను చూసి ద్విచక్ర వాహనంతో తప్పించుకునేందుకు ప్రయత్నించగా, అప్రమత్తమైన పోలీసులు వెంటాడి అతడిని అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. విచారణ అనంతరం కోర్టులో హాజరుపర్చగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు పంపినట్లు మల్యాల సీఐ రాజ్‌కుమార్ తెలిపారు. పాత కక్షలు, భూ వివాదమే హత్యకు కారణమని ప్రాథమిక విచారణలో తేలినట్లు పేర్కొన్నారు. కేసు ఛేదనలో కొడిమ్యాల ఎస్ఐ నరేశ్‌కుమార్ కీలక పాత్ర పోషించినట్లు సిఐ వెల్లడించారు.

## ప్రభుత్వ ఆసుపత్రి ముందు

# చెత్తకుప్పలు..!

- రోగుల ప్రాణాలతో చెలగాటమా..?
- పట్టించుకోని మున్సిపల్ శాఖ ప్రజల్లో ఆగ్రహం
- దుర్వాసన, దోమలతో నరకయాతన
- పరిశుభ్రతపై అధికారుల నిర్లక్ష్యానికి ఇదే నిదర్శనమా..?





కోరుట్ల, జూలై 15 ప్రజాజ్యోతిప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాల్సిన ప్రభుత్వ ఆసుపత్రి ముందు చెత్తాచెదారం పేరుకుపోవడంతో రోగులు, వారి సహాయకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కోరుట్ల పట్టణంలోని 32వ వార్డులో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి ప్రధాన ప్రవేశ ద్వారం వద్ద రోజుల తరబడి చెత్తను తొలగించకపోవడంతో పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. దీనిపై స్థానికులు, రోగులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రికి ప్రతి రోజు వందలాది మంది రోగులు చికిత్స కోసం వస్తుంటారు. అయితే ఆసుపత్రి ముందు చెత్తకుప్పలు, ప్లాస్టిక్ వ్యర్థాలు, మురుగు పేరుకుపోవడంతో దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో రోగులు ముక్కు మూసుకుని ఆసుపత్రిలోకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. వర్షాల కారణంగా చెత్తలో నీరు నిల్వ ఉండటంతో దోమలు, ఈగలు అధికంగా పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. స్థానికుల కథనం ప్రకారం, పలుమార్లు మున్సిపల్ అధికారుల దృష్టికి సమస్యను తీసుకెళ్లినా ఎలాంటి చర్యలు చేపట్టలేదని ఆరోపిస్తున్నారు. ఆసుపత్రి వంటి అత్యంత సున్నితమైన ప్రదేశం ముందు పరిశుభ్రతను నిర్లక్ష్యం చేయడం ప్రజారోగ్యానికి ముప్పుగా మారిందని వారు విమర్శిస్తున్నారు.

**– పరిశుభ్రత ఎక్కడ..?**

రాష్ట్ర ప్రభుత్వం పరిశుభ్రతపై ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికీ, కోరుట్లలో మాత్రం ప్రభుత్వ ఆసుపత్రి ముందు చెత్త పేరుకుపోవడం అధికారుల పనితీరుపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రజలకు ఆరోగ్యం కల్పించాల్సిన ఆసుపత్రి పరిసరాలే అపరిశుభ్రంగా ఉండటం బాధాకరమని పలువురు అభిప్రాయపడుతున్నారు.

**– ప్రజల డిమాండ్**

ఆసుపత్రి ముందు పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి, నిత్య పారిశుధ్య చర్యలు చేపట్టాలని, దోమల నివారణ కోసం ప్రత్యేకంగా ఫాగింగ్ నిర్వహించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితి పునరావృతం కాకుండా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు, రోగులు కోరుతున్నారు.

## మహిళల భద్రత, నేరాల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలి

కథలాపూర్, జులై 15(ప్రజాజ్యోతి): మహిళల భద్రత, నేరాల నియంత్రణపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ సూచించారు. కథలపూర్ పోలీస్ స్టేషన్‌ను బుధవారం జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. ముందుగా పోలీస్ స్టేషన్‌కు చేరుకున్న జిల్లా ఎస్పీ అశోక్ కుమార్‌కు స్టేషన్ ఎస్‌హెచ్‌వో, పోలీసు సిబ్బంది కలిసి గౌరవ వందనం చేశారు. అనంతరం వివిధ విభాగాలు, రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రజలకు సత్వర న్యాయం అందించడంతో పాటు విజిబుల్ పోలీసింగ్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. మహిళల భద్రత, సైబర్ నేరాల నియంత్రణ, మాదక ద్రవ్యాల నిర్మూలనపై చేపడుతున్న చర్యలను సమీక్షించారు. ప్రతి



ఫిర్యాదుపై వెంటనే స్పందించి బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని ఆదేశించారు. స్టేషన్‌లో పరిశుభ్రత, 5ఎస్ విధానాన్ని పాటిస్తూ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై సిబ్బందికి పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అనంతరం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కలు నాటి సిబ్బందితో సమావేశమయ్యారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల సి.ఐ లక్ష్మీనారాయణ, డీసీఆర్బి ఎస్.ఐ ప్రదీప్, కథాలపూర్ ఎస్సై రవి కిరణ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.